


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 23-09-2025 | సంపుటి - 24 | సంచిక -132 | రూ : 4 | పేజీలు: 8


## చర్చోపచర్చలు..!

- మెట్రో విస్తరణపై నిర్వహణ సంస్థకు వివిధ ప్రత్యామ్నాయాలు చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- లేదంటే తగిన రీతిలో ముందుకెళతామంటూ సంకేతాలు




2లో



2లో

## ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ

### టేకాఫ్‌కు ముందు విమానం దిగేసిన భారతీయులు

- ట్రంప్ హెచ్-1బీ వీసా నిర్ణయంతో తీవ్ర గందరగోళం
- టేకాఫ్‌కు ముందు ఎమిరేట్స్ విమానం దిగేసిన భారతీయులు
- మూడు గంటల పాటు ఆలస్యమైన విమాన ప్రయాణం

## సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

- ఒక్కో కార్మికుడికి రూ. 1,95,610 పంపిణీకి నిర్ణయం
- మొత్తంగా రూ. 819 కోట్లు విడుదల చేయనున్నట్లు
- 71 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికులకు లబ్ధి



2లో



## అక్టోబరులోపు అడ్డంకులు అధిగమించాలి

- ఎన్‌హెచ్ ప్రాజెక్టుల్లో భూసేకరణ, పరిహారంలో జాప్యం తగదు
- అటవీ అనుమతులపై కేంద్ర మంత్రులతో మాట్లాడతా
- ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం వరకు ఎలైన్‌మెంట్ ఖరారు చేయాలి
- అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

2లో



2లో

## గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

- గుజరాత్‌లోని పోర్‌బందర్ జెట్టీ వద్ద ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం
- బియ్యం, పంచదార లోడుతో సోమాలియా వెళ్లాల్సి ఉండగా ఘటన
- వేగంగా వ్యాపించిన మంటలు

## నేటి నుంచి కొత్త జీఎస్టీ...

2లో

### హైదరాబాద్ సహా తెలంగాణలోని

## పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం
- బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నిలిచిన నీరు

2లో






2లో

## యుద్ధం అక్కర్లేదు..

పీవోకే మనదే అవుతుంది: రాజ్‌నాథ్ సింగ్

### ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు..

## 'జనతా గ్యారేజ్': కేటీఆర్

- ఆర్ఆర్ఆర్ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని కేటీఆర్ హామీ
- సమస్యల పరిష్కారానికి తెలంగాణ భవన్‌లో న్యాయవాదుల సాయం
- అలైన్‌మెంట్లు మార్చడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని విమర్శ

2లో



# ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు.. 'జనతా గ్యారేజ్'

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే 'జనతా గ్యారేజ్' అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అలైన్‌మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అలైన్‌మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

## హైదరాబాద్ సహా తెలంగాణలోని
# పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్ద అంబర్‌పేట మొదలైన ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచిపోయింది. ఖైరతాబాద్ రాజ్ భవన్ రోడ్డులో మోకాలి లోతు వరకు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ
# టేకాఫ్‌కు ముందు విమానం దిగేసిన భారతీయులు

**అమెరికా, సెప్టెంబర్ 22 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్ 1బీ వీసాలపై తీసుకున్న ఆకస్మిక నిర్ణయం తీవ్ర గందరగోళానికి దారితీసింది. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారికి లక్ష డాలర్ల ఫీజు విధిస్తున్నట్లు ప్రకటించడంతో భయాందోళనలకు గురైన పలువురు భారతీయ ప్రయాణికులు, టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న విమానం నుంచి కిందకు దిగిపోయారు. ఈ అనూహ్య పరిణామంతో శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే, శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి భారత్‌కు బయలుదేరాల్సిన ఎమిరేట్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికాను విడిచి వెళితే తిరిగి రాలేమేమోనన్న ఆందోళనతో ప్రయాణికులు విమానం దిగేందుకు సిద్ధమయ్యారు. దీంతో విమానంలో గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రయాణికులు తమ ఫోన్లలో వార్తలు చూస్తూ, ఏం చేయాలో తెలియక ఆందోళన చెందారు. పరిస్థితిని గమనించిన విమాన కెప్టెన్, ప్రయాణం రద్దు చేసుకోవాలనుకునే వారు విమానం నుంచి దిగిపోవచ్చని ప్రకటించారు. ఈ ఘటన కారణంగా విమానం సుమారు మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. ఈ పరిణామాలపై ఓ ప్రయాణికుడు సోషల్ మీడియాలో వీడియోలను పంచుకున్నారు. "ఇది పూర్తి గందరగోళం. ట్రంప్ నిర్ణయంతో భారతీయ ప్రయాణికుల్లో భయం నెలకొంది. చాలా మంది విమానం దిగిపోవడానికే మొగ్గు చూపారు" అని ఆయన ఆ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు కీలక సూచనలు జారీ చేశాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న హెచ్ 1బీ వీసా హోల్డర్లు కనీసం రెండు వారాల పాటు దేశం విడిచి వెళ్లవద్దని కోరాయి. అలాగే, విదేశాల్లో ఉన్న తమ ఉద్యోగులు 24 గంటల్లోగా తిరిగి అమెరికాకు రావాలని సూచించాయి. ఈ గందరగోళంపై వైట్‌హౌస్ స్పష్టత ఇచ్చింది. లక్ష డాలర్ల ఫీజు అనేది కొత్తగా హెచ్ 1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని, అది కూడా ఒక్కసారి చెల్లించే ఫీజు అని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. ప్రస్తుత వీసా హోల్డర్లకు, పునరుద్ధరణలకు ఈ నిబంధన వర్తించదని ఆమె స్పష్టం చేశారు. అమెరికన్ కార్మికులకు బదులుగా తక్కువ నైపుణ్యం ఉన్న విదేశీయులను నియమించడాన్ని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ యంత్రాంగం తెలిపింది.

# గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

**గుజరాత్, సెప్టెంబర్ 22 :** గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో తీవ్ర కలకలం రేగింది. జెట్టీ వద్ద నిలిపి ఉంచిన ఓ భారీ సరుకు రవాణా నౌక అగ్నికి ఆహుతైంది. మంటలు వేగంగా వ్యాపించి నౌక మొత్తాన్ని చుట్టుముట్టడంతో పరిస్థితి అదుపు తప్పింది. తీరంలో పెను ప్రమాదం జరగకుండా నివారించేందుకు, అధికారులు మండుతున్న నౌకను సముద్రంలోకి నెట్టివేశారు. వివరాల్లోకి వెళితే, జామ్‌నగర్‌కు చెందిన హెచ్ఆర్ఎం అండ్ సన్స్ అనే సంస్థకు చెందిన ఈ నౌకలో పంచదార, బియ్యం వంటి సరుకులు ఉన్నాయి. ఈ లోడుతో నౌక సోమాలియాలోని బొసాసో నగరానికి బయలుదేరాల్సి ఉంది. అయితే, జెట్టీ వద్ద ఉండగానే ఒక్కసారిగా నౌకలో మంటలు చెలరేగాయి. అవి క్షణాల్లోనే విస్తరించి భారీ ఎత్తున ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో, జెట్టీకి, సమీపంలోని ఇతర నౌకలకు ప్రమాదం జరగకుండా ఉండేందుకు అధికారులు ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంటల్లో కాలిపోతున్న నౌకను తీరం నుంచి దూరంగా సముద్రంలోకి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

**ఢిల్లీ, సెప్టెంబర్ 22 :** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటుతున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు. పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

# అక్టోబరులోపు అడ్డంకులు అధిగమించాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తుతున్న అడ్డంకులను అక్టోబరులోగా అధిగమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రోడ్లకు అవసరమైన భూసేకరణ, పరిహారం పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందని కలెక్టర్లను ప్రశ్నించారు. ఈ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు. అటవీ అనుమతుల విషయంలో అవసరమైతే కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో మాట్లాడతానని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఎన్‌హెచ్ఏఐ, మోర్త్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులతో సీఎం అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జాతీయ ప్రాజెక్టులకు భూసేకరణ, అటవీ అనుమతులు, విద్యుత్ యుటిలిటీ ఛార్జీల సమస్యలు అడ్డంకిగా మారాయని ఎన్‌హెచ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన అప్పటికప్పుడే జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భూసేకరణ వేగవంతం చేసి రహదారుల పనులు వేగంగా జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అటవీ అనుమతులపై చర్చ సందర్భంగా 2002 నుంచి 2022 వరకు పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, అటవీ అనుమతులివ్వడం లేదని సీఎం దృష్టికి అటవీశాఖ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్‌కుమార్ తీసుకెళ్లారు. దీనిపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. ''అప్పటి ఉల్లంఘనల అంశాలు ఇప్పుడెందుకు? దీనిపై వివరాలను సీఎస్ వెంటనే సమర్పించాలి. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని ఇస్తాం. కేంద్ర మంత్రులతోనూ మాట్లాడతా. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్యప్రాణుల చట్టం అమలు చేస్తున్నారు. పీసీసీఎఫ్ చొరవ చూపి అటవీ అనుమతుల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలి.

*** ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను ఒకటిగా చూడాలి**

ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ నివృత్తి చేస్తున్నాం. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను ఒక్కటిగానే చూడాలి. వీటి పనులు ఏకకాలంలో జరిగేలా చూడాలి. ఉత్తర భాగానికి ఇచ్చిన జాతీయ రహదారి నంబరునే దక్షిణ భాగానికీ కేటాయించాలి. దక్షిణభాగం ఎలైన్‌మెంట్‌ను వెంటనే ఆమోదించాలి.

# సింగరేణి ఉద్యోగులకు
# దసరా బోనస్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు భారీ శుభవార్త అందించింది. సంస్థకు వచ్చిన లాభాల్లో వాటాగా ప్రతి కార్మికుడికి రూ. 1,95,610 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో సుమారు 71 వేల మంది కార్మికుల కుటుంబాల్లో పండగ శోభ ముందుగానే వచ్చినట్లయింది. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం వెల్లడించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో అద్భుతమైన పనితీరు కనబరిచిందని ఆయన తెలిపారు. సంస్థ మొత్తం రూ. 6,394 కోట్లు ఆర్జించగా, అన్ని ఖర్చులు పోను నికరంగా రూ. 2,360 కోట్ల లాభం వచ్చిందని వివరించారు. ఈ లాభాల్లో 34 శాతం వాటాను కార్మికులకు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ బోనస్ పంపిణీ కోసం ప్రభుత్వం మొత్తంగా రూ. 819 కోట్లను విడుదల చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోజనం సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఆత్మలాంటిది. ఇది కేవలం బొగ్గు గని మాత్రమే కాదు, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఒక ఉద్యోగ గని" అని అన్నారు. భవిష్యత్తులో సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా, కీలక ఖనిజాల మైనింగ్ రంగంలోకి కూడా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దసరా బోనస్‌తో పాటు దీపావళి సందర్భంగా కూడా కార్మికులకు మరో బోనస్ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# చర్చోపచర్చలు..!

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణను వీలైనంత త్వరగా చేపట్టాలన్న పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... నిర్వహణ సంస్థ ఎల్అండ్‌టీతో చర్చలను ముమ్మరం చేసింది. విస్తరణ త్వరగా పూర్తి చేస్తే... మెట్రోరైలు మొదటి దశలో నష్టాలను చవిచూస్తున్న ఎల్అండ్‌టీకి ప్రయోజనకరంగా ఉంటుందని, కలిసి రాకుంటే తగిన రీతిలో ముందుకు వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు... ఎల్అండ్‌టీతో పలుదఫాలుగా చర్చించారు. తాజాగా మూడు రోజుల క్రితం చర్చించి జాప్యం చేయకుండా... ఏదో ఒక నిర్ణయానికి రావాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఒకానొక సమయంలో బ్యాంకుల్లో ఉన్న రుణాలు రూ.13 వేల కోట్లు, నిర్మాణానికి అయిన ఖర్చు రూ.7 వేల కోట్లను కలిపి ఇస్తే పూర్తిగా తప్పుకొంటామని ఎల్అండ్‌టీ ప్రతిపాదించగా, రుణాల బాధ్యత వరకు పూర్తిగా తీసుకొంటామని, భారత రాష్ట్ర సమితి హయాంలో వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద పెండింగ్‌లో పెట్టిన బకాయిల వరకు ఇస్తామని ప్రభుత్వం వైపు నుంచి చెప్పినట్లు సమాచారం.

**కేంద్ర ప్రభుత్వం సూచనలతో...**

మొదటి దశ నిర్వహణతోపాటు రెండో దశలోనూ కొంతభాగాన్ని ఎల్అండ్‌టీ చేపట్టాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఉందని, పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని మూడేళ్లలో రెండోదశను పూర్తి చేయాల్సి ఉందని, దీనికి సహకరించాలని సీఎస్ సూచించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రెండోదశ ప్రతిపాదనను కేంద్రానికి పంపిన విషయం తెలిసిందే. సగం ఒకరు నిర్వహిస్తుంటే, మిగిలిన సగం వేరే వారు నిర్మించి, ఎలా నిర్వహిస్తారు... విక్రయించిన ప్రతి టికెట్‌లో ఎవరి వాటా ఎంత తదితర ప్రశ్నలను కేంద్రం లేవనెత్తినట్లు తెలిసింది.

## నేటి నుంచి కొత్త జీఎస్టీ...
# ప్రతిపక్షాల విమర్శలపై అమిత్ షా స్పందన

**ఢిల్లీ, సెప్టెంబర్ 22 :** దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కీలక మార్పులు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో భాగంగా పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ మార్పుల ద్వారా దేశంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన సరికొత్త శకం ప్రారంభమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. కొత్త విధానం ప్రకారం, ప్రస్తుతం ఉన్న 5%, 12%, 18%, 28% శ్లాబుల స్థానంలో కేవలం 5%, 18% అనే రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. ఈ మార్పుల వల్ల నిత్యావసరాలు, ఆహార పదార్థాలు, ఆరోగ్య బీమా, విద్యుత్, సిమెంట్, కార్లు, ట్రక్కులు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి అనేక ఉత్పత్తులు చౌకగా లభించనున్నాయి. అత్యంత విలాసవంతమైన వస్తువులపై 40% పన్ను విధించనుండగా, పొగాకు ఉత్పత్తులు మాత్రం పాత 28% ప్లస్ సెస్ పరిధిలోనే కొనసాగుతాయి. ఈ సంస్కరణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "ఇది దేశంలో నమ్మకంపై ఆధారపడిన పన్నుల



వ్యవస్థకు నాంది పలుకుతుంది. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికే పన్నులు విధిస్తారనే భావనను ఇది తొలగిస్తుంది. దేశాన్ని నడపడానికే పన్నులు వసూలు చేస్తారనే నమ్మకాన్ని 130 కోట్ల ప్రజల్లో కలిగిస్తుంది" అని వివరించారు. ఈ నిర్ణయంతో దేశంలో ఉత్పత్తి, వినియోగం రెండూ పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ సంస్కరణలను 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా వేసిన పెద్ద అడుగుగా అభివర్ణించారు. నవరాత్రుల మొదటి రోజున దేశంలో 'జీఎస్టీ పొదుపు పండుగ' ప్రారంభం కాబోతోందని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు యువత, మహిళలు, వ్యాపారులకు ఈ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపై అమిత్ షా విమర్శలు చేశారు. "కొందరు రాజకీయ నాయకులు జీఎస్టీని అపఖ్యాతి పాలు చేశారు. అది విజయవంతమవడం చూసి, ఆ ఆలోచన మాదేనంటూ ముందుకు వచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు ఎందుకు అమలు చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాలు రాజ్యాంగ హామీ కోరగా, వారు ఇవ్వలేకపోయారని, కానీ మోదీ ప్రభుత్వం ఆ హామీ ఇచ్చి రాష్ట్రాల నమ్మకాన్ని చూరగొన్నందునే జీఎస్టీ విజయవంతమైందని షా స్పష్టం చేశారు.

# తెలంగాణ మహిళల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ

* **టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి**





జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ మహిళల సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ అని టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ నాయక్ నగర్ లోగల సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ " అపురూప కాలనీ లో గల టివిఆర్ మోడల్ హై స్కూల్ లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీవిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ టి.అరుణ కుమారి హాజరై శోభాయ మయంగా నిర్వహించిన బతుకమ్మ పండుగను తిలకించి ఆనందించారు విద్యార్థినిలు తయారుచేసిన తిరక్క పువ్వు బతుకమ్మలకు, ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు నాలుగు ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని ఆదేశించారు.తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం గా బతుకమ్మ జాతరను నిర్వహించారు విద్యార్థిని లు ఉపాధ్యాయురాళ్లు ఇంద్రధనస్సు వలె రంగురంగుల,సాంప్రదాయపు పట్టు వస్త్రాలు ధరించి కోలాటం వేస్తూ అలరించారు వివిధ రకాల బతుకమ్మను తయారుచేసి తీసుకువచ్చారు అమ్మవారి ముఖా రవింద అలంకరణతో కలిగిన బతుకమ్మ ఎంగిలి బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తలుచుకొని ఆడి పాడి ఆనందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు పాల్గొని బతుకమ్మ ఆడి ఆనందించారు ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి , అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజు, ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ.. మన సంస్కృతిలో అంతర్భాగం

* **మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు**
* **కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బతుకమ్మ పండుగ.. మన తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలకు అనుగుణంగా బతుకమ్మ ఆడారు. విద్యార్థినిల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ అనేది మన సంస్కృతిలో అంతర్భాగమన్నారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. మన సంప్రదాయాలను బావితరానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

మేడిపల్లి ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తానని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్ రాజేష్ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ను రూ 40 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్లైన్ పనులను ఆయన పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ కొత్త చందర్ గౌడ్ రంగ బ్రహ్మన్న కొత్త గోపాల్ గౌడ్ శివశంకర్ ఏర్పుల మహేష్ రాసాల కుమార్ యాదవ్ బింగి శ్రీ కాంత్, గండు హరీష్, బింగి యోగేష్ యాదవ్ వివిధ కాలనీల అధ్యక్షులు స్థానిక మహిళలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మర్డర్ కేసుల్లో శిక్షలు పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అశ్వరావుపేట, మణుగూరు, కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మర్డర్ కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లావణ్య, విశ్వశాంతి, రాజారావు, మణుగూరు కోర్ట్ డ్యూటీ అధికారి అశోక్, కొత్తగూడెం 3టౌన్ కోర్ట్ డ్యూటీ అధికారి హేమీలాల్, అశ్వరావుపేట కోర్ట్ డ్యూటీ అధికారి నాగేశ్వరరావు లను శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించడంలో ప్రతిభ కనబరిచిన చుంచుపల్లి, సుజాత్‌నగర్ కోర్ట్ డ్యూటీ అధికారులు మోహన్, శోభన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం..

ప్రజా స్ఫూర్తి నల్లగొండ : వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండలోని విద్యుత్ కాలనీ, మరిగూడ వద్ద ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ జోనల్ హెడ్ మురళీ కృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వెహికల్స్ ఈ ప్రాంతానికి తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ షోరూమ్‌లో కంపెనీ తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయన్నారు. ఇందులో ఇటీవల విడుదలైన జెన్5 450 సిరీస్, ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా మోడల్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులు, మెరుగైన రేంజ్ వంటి అప్‌గ్రేడ్ ఆప్షన్లు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా రూ.18,500/ వరకూ పండుగ ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కలవన్నారు. ఈ కొత్త రిటైల్ షోరూమ్ ప్రారంభం ద్వారా ఏథర్ ఎనర్జీ తెలంగాణలోని నల్గొండ జిల్లా వరకు తన వ్యాపార విస్తరణలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకుందన్నారు. ఈ సందర్భంగా వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తేజ పవన్ కుమార్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మాకు ఒక ఏథర్ షోరూమ్ ఉందన్నారు. మా పని తీరు నచ్చి నల్గొండలో మరో అవకాశం ఇచ్చారన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలలో ఏథర్ అత్యంత ప్రాధాన్యత కలిగిన వాహనం అన్నారు. నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నల్గొండ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఈ వాహనాలు కస్టమర్లను పెట్రోల్ ఖర్చుల నుంచి విముక్తి కల్పిస్తాయన్నారు. స్టైలిష్‌గా కూడా ఉంటాయన్నారు. మహబూబ్‌నగర్‌లో మా మార్కెట్ షేర్ ప్రస్తుతం 30 శాతం ఉందని చెప్పారు. నల్గొండలో కూడా సమానమైన మార్కెట్ షేర్ సాధించడమే లక్ష్యమన్నారు. దసరా సీజన్లో కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు. మా ప్రత్యేకత ఏమిటంటే, ఏదైనా పాత వాహనాన్ని ఏథర్ వాహనంతో ఎక్స్చేంజ్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఫైనాన్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. తక్కువ డౌన్ పేమెంట్, తక్కువ వడ్డీ రేట్లు కలవన్నారు. కస్టమర్ల సౌలభ్యం కోసం నల్గొండలో కొన్ని చార్జింగ్ స్టేషన్లు కూడా ప్రారంభించబడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏథర్ ఎనర్జీ రీజినల్ మేనేజర్ కెవిన్ హెన్రీ, నెట్‌వర్క్ మేనేజర్ శామంత్, వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యాపార సంస్థల ఏర్పాటుతో పట్టణ అభివృద్ధి

* **రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..**
* **జోగిపేటలో నారాయణి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మంత్రి..**

అందోలు, ప్రజాస్ఫూర్తి : మన జోగిపేటలో నారాయణి లాంటి షాపింగ్ మాల్స్ రావటం వలన పట్టణం మరింత అభివృద్ధి చెంది ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం జోగిపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు అయిన నారాయణి షాపింగ్ మాల్ ను సరే సరే నాగ దుర్గ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణి షాపింగ్ మాల్ యజమాని అంతయ్య, విఠల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేటను వ్యాపార కేంద్రంగా మరింత అభివృద్ధి చెందడంలో కృషిచేస్తున్నామన్నారు. అనంతరం మంత్రి రూ.20వేల విలువైన దుస్తులను కొనుగోలు చేశారు. షాపింగ్ మాల్ యజమానులు మాట్లాడుతూ నారాయణిలో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు నారాయణి తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం నారాయణి ప్రత్యేకత అన్నారు. వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు నారాయణి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ , కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు , దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నదన్నారు. అమ్మవారి కృపతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలలందరిని చల్లగా చూడాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. అమ్మవారి పూజా కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, నక్క నాగరాజ్,సునీల్,నక్క ఫణీంద్ర రాజు , అఖిల్,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

* **తొమ్మిది రోజులు వివిధ రూపాలలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేటలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళ వాయిద్యాలతో సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి ఆయన సతీమణి కులం తేజ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కులం నరసింహారెడ్డి ఆయన సతీమణి పద్మమ్మ లు పాల్గొని ఆలయంలో నిర్వహించిన బాల పశుపతి చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు మొదటి రోజు సోమవారం బాలా త్రిపుర సుందరిగా, మంగళవారం కుమారి దేవిగా బుధవారం ప్రత్యంగికార దేవిగా, గురువారం శివానంద గౌరీ దేవిగా, శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా, శనివారం శ్రీ వారాహి దేవిగా, ఆదివారం కౌశిక్ దేవిగా, సోమవారం సరస్వతి దేవిగా, మంగళవారం దుర్గామాత దేవిగా, బుధవారం మహిషాసుర మర్దిని దేవిగా, గురువారం రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనుభద్రారెడ్డి మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేశం ఆయన సతీమణి లక్ష్మి, బుర్ర అశోక్, కొలను మాణిక్ రెడ్డి, ఫంగ శ్రీనివాసరావు, నిజాంపేట్ గ్రామస్తులు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు:ఎమ్మెల్యే జిఎంఆర్

* **జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష**




పటాన్ చెరు,ప్రజాస్ఫూర్తి 22: తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణ వేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్జమర్రి బ్రిడ్జి పనులను వేగవంతం చేయండి

* **రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**
* **జోగిపేట రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి..**
* **రెవెన్యూ, ఆర్అండ్బీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష..**



అందోలు, ప్రజాస్ఫూర్తి: జోగిపేట -అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్అండ్బీ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం అందోలు మండలం లోని అన్నసాగర్ లోని ఓ గెస్ట్ హౌస్‌లో ఆర్అండ్బీ, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి మాసానిపల్లి రోడ్డు వరకు, అజ్జమర్రి రోడ్డు నుంచి రిక్షాకాలనీ మీదుగా అంబేద్కర్ వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా 60 ఫీట్లు రోడ్డు ఏర్పాటు చేయాలని, కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ లకు ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు. బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జోగిపేట-అజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెదక్ జిల్లాలోని చిలిపిచెడ్, మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని అందోల్, హత్నూర మండలాల ప్రజలు జోగిపేటకు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ మార్గంలో బ్రిడ్జితో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జోగిపేట రోడ్డు విస్తరణ పనులపై ఎన్ని అడ్డంకులు వచ్చినా రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇందుకు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు . మక్త క్యాసారం రోడ్డు నిర్మాణం పనులు, కుసులూరు-గార్లపల్లి రహదారి నిర్మాణం పనుల పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు . పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు . ఈ కార్యక్రమం లో ఆర్అండ్ బి ఎస్ఈ వసంత్ నాయక్ , ఏ నర్సింహులు , డి ఈ రవీందర్ , ఏఈఈ శశాంక్, ఇంచార్జి తహసీల్దారు మధుకర్‌రెడ్డిలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు .

## హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో కొత్త డీఐ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాస్ఫూర్తి, కాప్ర : మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఫేజ్ 1 మెయిన్ రోడ్డులో పాత మంచినీటి పైప్‌లైన్ పగిలి, మంచినీటిలో మురుగు కలిసే సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా డీఐ పైప్‌లైన్ ఏర్పాటు చేయడం ప్రారంభించగా, ఈ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళా ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. తరువాత, కాలనీవాసుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మరియు డివిజన్ నాయకుల సహకారం కోసం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల దేవేందర్ రెడ్డి. డివిజన్ వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ శివరాం ప్రసాద్, గోవిందరెడ్డి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీ నారాయణ, నేమూరి మహేష్ గౌడ్, రమణ, శివ, దుర్గయ్య, బాబూరావు, నరేష్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు లాభాల పండుగ

* **సింగరేణి సంస్థ చరిత్రలో మరోసారి కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన వెలువడింది.**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్, సింగరేణి సీ & ఎం.డి ఎన్. బలరాం నాయక్, డైరెక్టర్లు అందరికీ కొత్తగూడెం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తో పాటు కొత్తగూడెం ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలిపారు.

* **2024–25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి లాభాలు**

మొత్తం లాభాలు: రూ.2360 కోట్లు
కార్మికులకు కేటాయింపు 34% (రూ.802.4 కోట్లు)
ఒక్కో పర్మనెంట్ కార్మికునికి సగటు లాభం రూ.1.95 లక్షలు
కాంట్రాక్టు కార్మికులకు: రూ.5,500 చొప్పున
మొత్తం పంపిణీ: రూ.819 కోట్లు
ఈ నిర్ణయం సింగరేణి పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులందరికీ పెద్ద ఆనందాన్ని కలిగించింది.

## ఆ విషయంలో తెలంగాణ రైతు కమిషన్ సక్సెస్

గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టబడిందని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నారని రైతు కమిషన్‌చైర్మన్‌కోదండ రెడ్డి అన్నారు. సోమవారం తమ కార్యాలయంలో ప్రొఫెసర్ హరగోపాల్, వ్యవసాయ రంగ ఆర్థిక నిపుణులు డి.నర్సింహారెడ్డితో పాటు కమిషన్ సభ్యులు భవానీ రెడ్డి, గడుగు గంగాధర్, భూమి సునీల్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వ్యవసాయం రంగంలో రావాల్సిన మార్పులపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ..ములుగు, గద్వాల్‌లో విత్తనోత్పత్తి రైతులకు విత్తన కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించడంలో కమిషన్ సక్సెస్ అయ్యిందన్నారు. కమిషన్ అద్భుతంగా పని చేస్తుందని రైతులకు నిత్యం అందుబాటులో ఉంటున్న విషయాన్ని తెలుసుకున్నట్లు హరగోపాల్ తెలిపారు.



## కొమరం భీం కాలనీ గుడిసె వాసులకు
# ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు 15 కిలోమీటర్ల దూరం పాదయాత్ర సాగింది. అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను ప్రారంభించారు. మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని "గుడిసెల బతుకమ్మకు ఇల్లు ఇవ్వాలి" అని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.

**సిపిఎం రాష్ట్ర నాయకుల విమర్శలు**

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ "గత ఎనిమిది సంవత్సరాలుగా 450 పేద కుటుంబాలు గుడిసెల్లోనే కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవిస్తున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా గుడిసె వాసుల గోస కనిపించదా? ఇళ్ల స్థలాలు పంపిణీ అయ్యే వరకు, ఇళ్లు నిర్మించే వరకు పోరాటం ఆగదు. అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం." అని హెచ్చరించారు. మచ్చ వెంకటేశ్వర్లు (జిల్లా కార్యదర్శి) "గుడిసె వాసులకు ఎర్రజెండా అండగా ఉంటుంది. ఇళ్ల స్థలాలు సాధించేంతవరకు ఎంతటి పోరాటానికైనా వెనకడము లేదు." అని స్పష్టం చేశారు.

* **అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ (రాష్ట్ర కమిటీ సభ్యులు)***

"ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మంత్రులకు ఈ జిల్లాలో పర్యటించే నైతిక అర్హత లేదు. పట్టాలు ఇవ్వకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గర వంటావార్పు చేసి అక్కడే నివాసం ఉంటాం." అని హెచ్చరించారు.

* **సిపిఎం హెచ్చరిక***

ప్రజలకు తాగునీరు, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు కూడా లేవని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం సెలెమెలు తవ్వుకొని తాగుతున్న పరిస్థితి వస్తే ప్రభుత్వానికి మానవత్వం ఎక్కడుందని ప్రశ్నించారు. పాములు, పురుగుల మధ్య జీవనం సాగిస్తున్నా అధికారులకు పట్టడం లేదని విమర్శించారు. పోరాటంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, పద్మ నాయకులు, తులసిరామ్, ఈశం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల బారిన పడకుండా
# ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**: కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 250 ఇండ్లలో సోదాలు జరిపి, నెంబర్ ప్లేట్లు లేని 100 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు సీజ్ చేశారు. రూ 20,000 విలువ గల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసి, బెల్ట్ షాపులు నడుపుతున్న 5 మందిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లు, రూ 2,000 విలువ గల గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసి సంబంధిత కేసులు నమోదు చేశారు. తరువాత ప్రజలతో సమావేశమై డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి" అని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీస్ సేవలు పొందాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి, మద్యం సేవించి వాహనాలు నడపరాదని విజ్ఞప్తి




చేశారు. నేరాల నియంత్రణ కోసం ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1 టౌన్ సీఐ కరుణాకర్, 3 టౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు రమణా రెడ్డి, భాదవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అమ్మవారు

* **కన్సాన్ పల్లిలో ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు...**



అందోలు, ప్రజాస్ఫూర్తి : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొలిరోజున స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచారు. అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలోని దుర్గా భవాని మాత ఆలయం వద్ద సోమవారం దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణపతి పూజ, అభిషేకం, ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన వంటి కార్యక్రమాలను దేవునూరి మాణిక్యం స్వాతి దంపతుల చేతుల మీదుగా గ్రామ పురోహితులు ఆనంద్ శర్మ ఘనంగా జరిపించారు. అనంతరం నిర్వాహకులు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.శక్తి స్వరూపిణి అయిన పార్వతీ అవతారాలలో నవదుర్గ అవతారాలను ముఖ్యమైనవని, ఆ తల్లి బ్రహ్మ, విష్ణు, శివ అంశలతో మహాసరస్వతి, మహాలక్ష్మి, మహంకాళిగా అవతరించిందన్నారు. ప్రతీ అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడి మొత్తం తొమ్మిది రూపాలలో నవ దుర్గలుగా భావిస్తారని ఆయన పేర్కొన్నారు. స్వర్ణకవచాలంకృత రూపంలో దుర్గాదేవి అష్టభుజాలతో, నక్షత్రాల కన్నా అధికమైన కాంతి కలిగిన ముక్కుపుడక ధరించి, బంగారు ఛాయ కలిగిన మోముతో దర్శనమిస్తుందని,ఆకర్షణ శక్తి, ఆరోగ్య ప్రదాన లక్షణం కలిగిన స్వర్ణ కవచాన్ని ధరించిన దుర్గను ఆరాధిస్తే సకల విజయాలూ లభిస్తాయని ఆనంద్ శర్మ భక్తులకు వివరించారు.

## చిన్న చెర్లపల్లి గ్రామంలో అక్రమ భూ ఆక్రమణపై ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు



ప్రజాస్ఫూర్తి, కాప్ర : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కాప్రా మండలం, చిన్న చెర్లపల్లి గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్లు 30, 288, 500 లోని ప్రభుత్వ భూములు అక్రమ ఆక్రమణకు గురవుతున్నాయి. స్కూల్ కోసం కేటాయించిన భూమి కూడా కబ్జాదారుల హస్తంలో చిక్కిపోవడం స్థానిక ప్రజల ఆందోళనకు కారణమైంది. ఈ విషయంపై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు చేసిన బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్, గతంలో కూడా ఈ సమస్యలపై కాప్రా మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఒక్కరోజు మాత్రమే చర్యలు తీసుకున్నారు. ఈ ఫిర్యాదును ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి సమర్పించిన తర్వాత, ఎమ్మెల్యే వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ కి లేఖ రాసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ స్పందనకు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ అభినందనలు తెలిపారు. ప్రజా దర్బార్‌లో అధికారులు కూడా వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

* **చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం గాంధీ పార్క్ పరిధిలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ మన్మధ కుమార్ హాజరై, మాట్లాడారు. విద్యార్థులు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులు తమ పరిధి మేర జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90శాతానికి పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం పెరిగిన తర్వాత మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆలోచన విధానాలలో మార్పు చేసుకుని దురగాథలు చోటు చేసుకుంటున్నాయన్నారు.

# స్మగ్లర్ బసరత్ ఖాన్ ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నారు? బండి తీవ్ర ఆరోపణలు

కారు పార్టీ అక్రమంగా తెచ్చిన లగ్జరీ కార్లపై నడుస్తుందని, లగ్జరీ కార్ల స్కామ్ నిందితుడు బసరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నాడని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సోమవారం ఎక్స్‌వేదిక స్పందిస్తూ ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయని సందేహం వ్యక్తం చేశారు. మార్కెట్ ధర చెల్లించారా, లేక తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా అంటూ నిలదీశారు.పేమెంట్లు బినామీ పేర్లతో నకిలీ ఆదాయమా, మనీలాండరింగ్ ద్వారా వచ్చాయని ప్రశ్నించారు. ఈ స్కామ్‌లో కేసీఆర్ కుటుంబం నేరుగా ప్రయోజనం పొందినట్లు అవుతుందన్నారు.వాస్తవాలు బయటకు వచ్చేందుకు సంబంధిత శాఖలు విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు.

*** బసరత్ ఖాన్‌తో కేటీఆర్‌కు సంబంధాలు : బండి సంజయ్**

ల్యాండ్ క్రూజర్ వాహనాల స్మగ్లర్ బసరత్ ఖాన్ తో కేటీఆర్ కు సంబంధాలున్నాయని, బసరత్ ఖాన్ స్మగ్లింగ్ చేసిన ల్యాండ్ క్రూజర్ వాహనం కేటీఆర్ వాడుతున్నారు. 8 వాహనాలను స్మగ్లింగ్ చేసినట్లు డీఆర్ఐ అధికారుల విచారణలో బసరత్ ఖాన్ ఒప్పుకున్నారు. తాను స్మగ్లింగ్ చేసిన 8 ల్యాండ్ క్రూజర్ల వాహనాల నెంబర్లను అధికారుల ముందు వాంగ్మూలం బసరత్ ఖాన్ ఇచ్చారు. ఆ వాహనాల్లో కేటీఆర్ వాడుతున్న వాహనం కూడా ఉన్నట్లు అంగీకరించినట్లు బయటపడింది. కేటీఆర్ వాడే వాహనం ఎట్ హోం హాస్పిటాలిటీ సర్వీస్ పేరుతో రిజిస్టర్ అయినట్లుగా డీఆర్ఐ అధికారులు గుర్తించారు. ఎట్ హోం కంపెనీపై అధికారులు విచారణ సిద్ధమయ్యారు. ఎట్ హోం కు, కేటీఆర్ కుటుంబానికి మధ్య ఉన్న లింక్ పై లోతుగా అధికారులు ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు.



## సాకేరా వద్ద నేపాల్ కూలీల బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

బోథ్: ఆదిలాబాద్ జిల్లా సాకేరా వద్ద నేపాల్ కూలీలు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను బోథ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బెంగళూరులో పనిచేస్తున్న నేపాల్ కూలీలు దసరా పండుగకు మహారాష్ట్ర మీదుగా నేపాల్‌కు బస్సులో బయల్దేరారు. ఈక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సాకేరా వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రమాదాన్ని గమనించి క్షతగాత్రులను బోథ్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో




బస్సులో దాదాపు 100 మంది కూలీలు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## సమ్మక్క సాగర్ ప్రాజెక్టు.. ఎన్‌వోసీ జారీకి ఛత్తీస్‌గఢ్ సీఎం అంగీకారం!

రాయ్‌పుర్: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌ని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం కలిశారు. గోదావరిపై తెలంగాణ చేపట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నిరభ్యంతర పత్రం (NOC) జారీ చేయాలని ఆయన్ను కోరారు. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే ప్రాంతానికి పరిహారం ఇస్తామని తెలిపారు. సహాయ, పునరావాస చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఈ ప్రాజెక్టుకు ఎన్‌వోసీ జారీకి ఛత్తీస్‌గఢ్ సీఎం సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో తెలంగాణ తరపున ఆయనకు



ఉత్తమ్ ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్‌వోసీపై చర్చించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరుతూ సీఎం విష్ణుదేవ్ సాయ్‌కు ఇటీవల ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. తెలంగాణలో నీటి లభ్యతను పెంచేందుకు గోదావరిపై 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్టు వెనుక జలాల వల్ల ఛత్తీస్‌గఢ్‌లో కొంత భూభాగం ముంపునకు గురవుతోంది. ముంపు ప్రాంతంలో భూసేకరణ, పరిహారం చెల్లించే విషయంపై ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. ఇదే అంశంపై ఎన్‌వోసీ జారీలో సీఎం సహకారం గురించి ఉత్తమ్ ఇటీవల ఛత్తీస్‌గఢ్ సీఎంకు రాసిన లేఖలో ప్రస్తావించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. చెరువులను తలపించిన రోడ్లు

**అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఈ వానకు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, వనస్థలిపురం, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో రోడ్లపై వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆ ఫొటోలు.**



మెహిదీపట్నం - గచ్చిబౌలి మార్గంలో టోలీచౌకి- షేక్ పేట వంతెనపై భారీగా నిలిచిన వాహనాలు



పనామా వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వర్షం నీరు



చెరువును తలపిస్తున్న అమీర్‌పేట ప్రధాన రహదారులు



వనస్థలిపురంలో..



ఎస్ఆర్ నగర్, మైత్రివనం మార్గంలో ట్రాఫిక్ జామ్



యూసుఫ్ గూడలోని శ్రీకృష్ణ నగర్‌లో మ్యాన్‌హోల్ నుంచి ఉప్పొంగుతున్న వరద



వనస్థలిపురంలో జలమయమైన రోడ్లు



రాజ్ భవన్ రోడ్డులో చెరువును తలపిస్తున్న రహదారులు



## జూబ్లీహిల్స్‌లో నీటమునిగిన దేవరకొండ బస్తీ.. బాధితులను పరామర్శించిన మేయర్

హైదరాబాద్: భారీ వర్షం కారణంగా నాలా ఉప్పొంగి జూబ్లీహిల్స్ వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లోని దేవరకొండ బస్తీ నీట మునిగింది. ఇళ్లలోకి నీరు చేరడంతో బస్తీ వాసులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి.. హైడ్రా అధికారులతో కలిసి కాలినడకన దేవరకొండ బస్తీకి చేరుకొని బాధితులను పరామర్శించారు. నీట మునిగిన బస్తీ ప్రాంతాన్ని, నాలాను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాలా పూడికతీత పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులకు మేయర్ సూచించారు. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి కేబీఆర్ పార్క్ వద్ద వాటర్ లాంగింగ్ పాయింట్‌ను పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని కేసీపీ కూడలి వద్ద వరద నీటి మళ్లింపు కోసం ఏర్పాటు చేసిన భూగర్భ సంపును పరిశీలించారు.




## జీపీఎస్సీ సభ్యులుగా మరో ముగ్గురి నియామకం

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

## సీఎం ఆదేశం.. మాజీ డీఎస్పీ నళినిని కలిసిన యాదాద్రి కలెక్టర్

యాదాద్రి భువనగిరి: మాజీ డీఎస్పీ నళినిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. సీఎం ఆదేశాల ఆమె నివాసానికి వెళ్లి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెకు సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న కలెక్టర్.. సర్వీస్ సమస్యల్ని త్వరలో పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి వివరించారు. నళిని చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో వైద్యపరంగా అయిన ఖర్చులను సైతం సీఎం సహాయ నిధి నుంచి ఇస్తామని, ఏ విధమైన సాయం కావాలన్నా చేస్తామని సీఎం చెప్పమన్నారని తెలిపారు. అయితే, తాను ఆయుర్వేద వైద్యం, యోగాతో కోలుకుంటున్నాని.. పెద్దగా ఖర్చేమీ కాలేదని నళిని చెప్పారని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ నిబంధనల గురించి ఆమె కోరగా.. ఆ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే ఆమె పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. తాను ప్రాణాపాయస్థితిలో ఉన్నానంటూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన నళిని వీలునామా, మరణ వాంగ్మూలం పేరిట ఓ లేఖను తన ఫేస్‌బుక్ ఖాతాలో ఆదివారం పోస్టు చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే.

# నా రీల్స్ చూడటం ఆపండి: కేజ్రీవాల్‌కు ఢిల్లీ సీఎం చురకలు

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ సీఎం రేఖాగుప్తా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తన రీల్స్ చూడటం ఆపేయాలని చురకలు అంటించారు. ఇంతకీ విషయం ఏంటంటే..? రేఖా గుప్తా మాట్లాడుతున్నట్టుగా ఉన్న ఒక వీడియోను ఆదివారం అరవింద్ కేజ్రీవాల్ షేర్ చేశారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై ఆమె మాట్లాడుతున్నట్టుగా అందులో ఉంది. ''70 ఏళ్లపాటు కాంగ్రెస్ ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడినంతకాలం అంతా బాగానే ఉంది. ఇప్పుడు మేం చేస్తే మాత్రం వారు బాధపడుతున్నారు. వారు విజయం సాధిస్తే.. ప్రజాతీర్పు అంటారు. మేం గెలుపొందితే, ఈవీఎంలు హ్యాక్ అయ్యాయని ఆరోపిస్తారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే ఉంటారు'' అని సీఎం చెప్తున్నట్టుగా ఆ వీడియో ఉంది. 'సీఎం ఏం మాట్లాడుతున్నారు..?' అని ఆ క్లిప్‌ను ఎక్స్ వేదికగా కేజ్రీవాల్ పోస్టు చేశారు. అదొక ఎడిటెడ్ వీడియో అని భాజపా తోసిపుచ్చింది. తాజాగా ఇదే అంశంపై రేఖా గుప్తా స్పందించారు.



కార్యకర్తలతో మాట్లాడుతూ.. ''కేజ్రీవాల్ సర్.. నాకు సంబంధించిన రీల్స్, ఇంటర్వ్యూలు చూడటం తగ్గించుకోవాలి. మేడమ్ ఏం చెప్పారు..ఏం చెప్పలేదో తెలుసుకునేందుకు రోజంతా మీరు నా రీల్స్ చూస్తున్నారని అనుకుంటున్నాను. ఆయన నిజంగా దృష్టి పెట్టాలనుకుంటే.. వరదలతో ఇబ్బందిపడిన పంజాబ్ ప్రజల గురించి ఆలోచించండి. ఆయన బాధితుల దగ్గరకు వెళ్లినట్లు నాకైతే కనిపించలేదు'' అని సెటైర్ వేశారు. పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీపార్టీ అధికారంలో ఉంది.

## విమానం గాల్లో ఉండగా.. కాక్‌పిట్ డోర్ తెరవబోయిన ప్రయాణికుడు

విమానం గాల్లో ప్రయాణిస్తున్న సమయంలో దాని కాక్‌పిట్‌లోకి చొరబడేందుకు ఓ ప్రయాణికుడు తీవ్రంగా యత్నించాడు. ఈ ఘటన బెంగళూరు నుంచి వారణాశికి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ IX 1086 విమానంలో చోటు చేసుకొంది. ఉదయం 8 గంటల సమయంలో విమానం గాల్లో ఉండగా.. ఓ ప్రయాణికుడు పైలట్లు ఉండే కాక్‌పిట్‌లో చొరబడాలని తీవ్రంగా యత్నించాడు. కానీ, సాధ్యం కాలేదు. వెంటనే స్పందించిన సిబ్బంది.. అతడిని సీటులో కూర్చొబెట్టారు. విమానం వారణాశిలో దిగిన తర్వాత సీఐఎస్ఎఫ్ సిబ్బందికి అతడిని అప్పజెప్పారు. వాస్తవానికి కాక్‌పిట్‌లో ప్రవేశించే డోర్‌ను తెరవాలంటే ఓ ప్రత్యేకమైన పాస్‌కోడ్ ఉంటుంది. దానిని ఎంటర్ చేశాక కూడా.. సదరు వ్యక్తి కెప్టెన్ నిర్ణయం ఆధారంగానే లోపలికి ప్రవేశించగలడు. ఈ ఘటనపై ఎయిర్



ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకంగా స్పందించలేదు. కాకపోతే ప్రయాణికుల భద్రత విషయంలో ఏమాత్రం రాజీపడమని పేర్కొంది. సదరు ఘటనకు సంబంధించిన రిపోర్టులు తమ దృష్టికి వచ్చాయని పేర్కొంది. సదరు ప్రయాణికుడు మరుగుదొడ్డి కోసం వెతుకుతూ కాక్‌పిట్ వద్దకు వెళ్లాడని వెల్లడించింది. ఈ ఘటనను సంబంధింత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించింది.

## సింగర్ మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం: అస్సాం సీఎం

అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ (52) ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన (Zubeen Garg) మృతిపై వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. మంగళవారం ఉదయం గువాహటి వైద్యకళాశాల ఆసుపత్రిలో నిపుణుల బృందం ఈ ప్రక్రియ నిర్వహిస్తుందని చెప్పారు. కొన్ని వర్గాల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ''జుబీన్‌కు మరోసారి పోస్టుమార్టం అనవసరమని వ్యక్తిగతంగా భావిస్తున్నాను. ఎందుకంటే.. సింగపూర్‌లో ఆధునిక వైద్య సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. కానీ, కొన్ని వర్గాల డిమాండ్ మేరకు ఈమేరకు



నిర్ణయం తీసుకున్నాం. ఆయన విషయంలో ఎటువంటి వివాదాన్నీ సృష్టించాలనుకోవడం లేదు. రెండోసారి పోస్టుమార్టానికి సంబంధించి ఆయన సతీమణి అనుమతి తీసుకున్నాం'' అని సీఎం హిమంత వెల్లడించారు. జుబీన్ డెత్ సర్టిఫికెట్‌పై అనుమానాలు ఉన్నాయని, దాన్ని సీఐడీకి అప్పగించనున్నట్లు అంతకుముందు ముఖ్యమంత్రి పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నెల 19న సింగపూర్‌లో స్కూబా డైవింగ్ చేస్తుండగా జుబీన్ మరణించినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. వీటిని నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నిర్వాహకులు ఖండించారు. విహార నౌకలో ప్రమాదానికి గురైన జుబీన్‌ను సింగపూర్ హాస్పిటల్‌కు తరలించారని, అక్కడే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం భౌతికకాయాన్ని అస్సాం (Assam) కు తీసుకొచ్చారు. గువాహటిలోని సరూసజయ్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. మంగళవారం నగర శివారులో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



## పైలట్లే స్విచ్ఛాఫ్ చేశారనడం దురదృష్టకరం
### ఎయిరిండియా ప్రమాద నివేదికపై సుప్రీం వ్యాఖ్యలు

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటువంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. ''న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం?'' అని ప్రశ్నించింది.

## రష్యా 'ఎస్-400'.. వచ్చే ఏడాదికి డెలివరీ పూర్తి!

భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఒప్పందం ప్రకారం 2026 నాటికి భారత్‌కు ఎస్400 క్షిపణి వ్యవస్థల డెలివరీని రష్యా పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. రక్షణ వర్గాలను ఉటంకిస్తూ రష్యన్ మీడియాలో ఈమేరకు కథనం వెలువడింది. 5.43 బిలియన్ డాలర్ల వ్యయంతో అయిదు 'ఎస్ 400' క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు 2018లో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటివరకు నాలుగు వ్యవస్థలను భారత్‌కు అప్పగించిందని, మరో వ్యవస్థను వచ్చే ఏడాదికల్లా డెలివరీ చేయనున్నట్లు కథనం పేర్కొంది. ''భారత్‌కు అయిదు ఎస్400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను సరఫరా చేసే ఒప్పందాన్ని రష్యా 2026లో పూర్తి చేయనుంది. వీటిలో నాలుగు వ్యవస్థలను ఇప్పటికే డెలివరీ చేసింది. అయిదో వ్యవస్థను వచ్చే ఏడాది అప్పగించనుంది'' అని రక్షణ వర్గాలను ఉటంకిస్తూ 'టాస్' వార్తాసంస్థ పేర్కొంది. అయితే, ఈ సంఖ్యపై భారత్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. రష్యా నుంచి ఎస్400 కొనుగోలుపై అగ్రరాజ్యం నుంచి ఒత్తిడి ఎదురైనా భారత్ వెనకడుగేయలేదు. ఈ ఒప్పందం



కాట్సా ఆంక్షలకు దారితీయొచ్చని 2021లో నాటి అమెరికా రక్షణశాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ హెచ్చరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ అత్యాధునిక ఆయుధ వ్యవస్థ సమర్థంగా పనిచేసింది. పాకిస్థాన్‌కు చెందిన లక్ష్యాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల అవతల నుంచే ధ్వంసం చేసినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా నుంచి మరిన్ని క్షిపణి వ్యవస్థల కొనుగోలుకు ఆసక్తిగా ఉన్నామని రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్ సేఠ్ ఇటీవల ఆ దేశ పర్యటన సందర్భంగా పేర్కొన్నారు. మరింత శక్తిమంతమైన 'ఎస్ 500' క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసే అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## గుంతల సమస్యను పరిష్కరించేలా.. ప్రజంటేషన్ ఇచ్చిన సీఆర్ఆర్ఐ

భోపాల్ : రోడ్లపై గుంతలు పడటం, వాటివల్ల ప్రమాదాలు జరగడం వంటివి వర్షాకాలంలో ప్రజలను వేధించే సమస్యల్లో ప్రధానమైనవి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఈ బెడదను తప్పించేందుకు ఆటోమేటిక్ పాట్‌హోల్స్ ఫిల్లింగ్ మెషిన్‌ను సెంట్రల్ రోడ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ అభివృద్ధి చేసింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి దాని పనితీరుపై ప్రజంటేషన్ ఇచ్చింది. సాంకేతిక అద్భుతం కృత్రిమమేధ సహాయంతో పాట్‌హోల్స్ ఫిల్లింగ్ మెషిన్‌ను రూపొందించారు. గుంతలు పూడ్చేందుకు కావాల్సిన పదార్థాలన్నీ దానిలో ఉంటాయి. వాటిని రోడ్డుకు అనుగుణంగా సర్దేందుకు ఒక రోలర్ అమరిక కూడా ఉంది. తక్కువ సమయంలో గుంతలను సరిచేయడమే కాకుండా రెండేళ్లపాటు మళ్లీ ఎలాంటి ఇబ్బంది ఉండదని సీఆర్ఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ పర్యవేక్షణలో వారు దానిని తయారుశారు.



ఆటోమేటిక్ పాట్‌హోల్ రిపేర్ సిస్టమ్‌కు నిఘా కెమెరాలు లింక్ అయి ఉంటాయి. అవి పాట్‌హోల్స్‌ను గుర్తించి.. ఆ దిశగా మెషిన్‌ను నడిపిస్తాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. విదేశీ మెషిన్లతో పోలిస్తే.. సీఆర్ఆర్ఐ సగం ధరకే వాటిని రూపొందించిందని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో రోడ్లకు అనువుగా వేర్వేరు వెర్షన్లలో వాటిని తయారు చేశారు. వీటివల్ల సమయంతోపాటు ఖర్చు తగ్గనుందని పేర్కొన్నారు. అదే సమయంలో రోడ్డు భద్రత మెరుగుపడటంతో పాటు మన్నిక కూడా ఉంటుందని చెప్పారు. మహారాష్ట్రలోని పుణె రోడ్లపై ఈ మెషిన్‌ను పరీక్షించి సానుకూల ఫలితాలు పొందినట్లు తెలిపారు.



## మూడు దశల్లో బిహార్ ఎన్నికలు..?

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ శరవేగంగా చర్యలు తీసుకొంటోంది. ఛట్‌పూజ వేడుకల తర్వాత పోలింగ్ నిర్వహించవచ్చని ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. నవంబర్ 22వ తేదీతో బిహార్ అసెంబ్లీ గడువు ముగుస్తుంది. ఆ లోపే ఈ ఎన్నిక జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఇండియా టుడే కథనం వెలువరించింది. మూడు విడతల్లో నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ గడువు ముగిసేనాటికే.. కొత్త సభ్యుల ఎంపికను పూర్తిచేయాల్సి ఉంటుంది. 2020లో కూడా మూడు విడతల్లోనే పోలింగ్ నిర్వహించారు. నాడు 71 సీట్లకు అక్టోబర్ 28న, 94 స్థానాలకు నవంబర్ 3న, మరో 78 నియోజకవర్గాల్లో నవంబర్ 7న నిర్వహించారు. ఇక 2015లో మాత్రం ఐదు విడతల్లో పోలింగ్ జరిగింది.

## సభలకు వచ్చే జనమంతా ఓటేయరు: కమల్‌హాసన్

చెన్నై: బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ అన్నారు. ఇది టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు మాత్రమే కాదని, తనకూ వర్తిస్తుందన్నారు. ఈమేరకు చెన్నైలో విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో విజయ్ నిర్వహిస్తోన్న ప్రచార సభలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారు. దీనిపై రాష్ట్ర నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. దీనిపై తాజాగా కమల్ హాసన్ కు ప్రశ్న ఎదురైంది. ''సభలకు వచ్చే జనమంతా ఓటేయ్యరు. కచ్చితంగా అంతా ఓటింగ్‌గా మారదు. ఇది నాయకులందరికీ వర్తిస్తుంది. ఇందుకు విజయ్ మినహాయింపేమీ



కాదు. నాతో సహా భారత్‌లో ఉన్న నేతలందరికీ ఈ మాట సరిపోతుంది'' అని అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్‌కు ఏం సలహా ఇస్తారని అడగ్గా.. సన్మార్గంలో ధైర్యంగా ముందుకుసాగుతూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అందరికీ ఇదే విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. రాజకీయ నేతలే కాదు.. సినిమా రంగంలో ఉన్నవారు విమర్శలను ఎదుర్కొంటారని అన్నారు. అప్పుడే అడుగుపెట్టిన వారిని విమర్శలు వదలవని వ్యాఖ్యానించారు. కాగా.. రెండురోజుల క్రితం తిరువారూర్‌లో జరిగిన ఓ సభలో విజయ్ మాట్లాడుతూ ఒక అనుమానం వ్యక్తం చేశారు. ''సభకు వచ్చే జనాలంతా ఓట్లేయరని అంతా అంటున్నారు. అది నిజమా..?'' అని అడిగారు. దానికి అక్కడున్న జనమంతా 'విజయ్' అని నినదించారు. పరోక్షంగా తాము విజయ్‌కు ఓటేస్తామని వారు చెప్పారు. అందుకు టీవీకే చీఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పతనమైన స్టాక్ మార్కెట్లు..! కుప్పకూలిన ఐటీ స్టాక్స్..!



**ముంబై:** భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి.

నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం. ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదారులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండవని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరిమితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయింట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. అయితే, శుక్రవారం భారత మార్కెట్లు ముగిసిన వెంటనే ట్రంప్ కొత్త వీసా విధానాన్ని ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే ఐటీ స్టాక్ భారీగా పతనమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఊహించినట్లుగానే ఐటీ స్టాక్స్ భారీగా పడిపోయాయి.

## విదేశీ డిజిటల్ కంపెనీలపై మళ్లీ ఈక్వలైజేషన్ లెవీ విధించండి



**న్యూఢిల్లీ:** భారత మార్కెట్ నుంచి విస్తృత ఆదాయం పొందుతున్న విదేశీ డిజిటల్ కంపెనీలపై మళ్లీ ఈక్వలైజేషన్ లెవీని విధించాలని ఇండియన్ డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ సందర్భంగా వినతి సమర్పించారు. వాస్తవానికి కేంద్రం ఈ లెవీని తొలగించడం వల్ల డిజిటల్ రంగంలో అసమాన పరిస్థితులు తలెత్తాయని పేర్కొన్నారు. విదేశీ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లకు పరిస్థితులు అనుకూలంగా మారినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే ఆ సంస్థలు వార్తలను వివిధ రకాల వేదికలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా షేర్ చేస్తున్నాయని చెప్పారు.

ఓఈసీడీ/జీ20 కింద ది గ్లోబల్ పిల్లర్ వన్ ఫ్రేమ్‌వర్క్ అమల్లోకి వచ్చేలోపు.. ఫ్రాన్స్, యూకే, ఇటలీ, స్పెయిన్ వంటివి ఇప్పటికే డిజిటల్ సర్వీసెస్ ట్యాక్స్‌ల వంటి వాటిని తాత్కాలిక చర్యలుగా చేపట్టినట్లు పబ్లిషర్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అతిపెద్ద డిజిటల్ మార్కెట్ అయిన భారత్‌లో అటువంటి వ్యవస్థ లేకపోవడం ఇక్కడి పబ్లిషర్లు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు.

"ఇండియన్ డిజిటల్ పబ్లిషర్స్ ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌కు కట్టుబడిన భాగస్వాములు. దీర్ఘకాలం సుస్థిరత కోసం నిష్పక్షపాతమైన నియంత్రణ.. తగిన ఆర్థిక పరిస్థితులు అవసరమన్నారు. ఈక్వలైజేషన్ లెవీ వంటివి లేకపోతే.. దేశీయ పబ్లిషర్స్ నాణ్యమైన జర్నలిజం, కంటెంట్ తయారీకి వ్యయాలను భరిస్తుంటే..విదేశీ సంస్థలు మాత్రం భారత మార్కెట్ ఫలాలను అనుభవిస్తున్నాయి" అని అన్నారు. తాము తయారు చేసిన కంటెంట్‌ను భారీ టెక్ ప్లాట్‌ఫామ్‌లు ఎటువంటి అనుమతులు లేకుండా భారీ కృత్రిమ మేధ కార్పొరేషన్ల సాయంతో దుర్వినియోగం చేయడంతోపాటు.. మార్కెట్లో పోటీలేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సత్వరమే ఈ విషయాన్ని సమీక్షించి ఈక్వలైజేషన్ లెవీని మళ్లీ విధించడమో.. లేదా తగిన చర్యలు తీసుకోవడమో చేయాలని కోరారు.

గతంలో 6శాతం ఈక్వలైజేషన్ లెవీ విధించడంతో దేశీయ డిజిటల్ పబ్లిషర్స్, ప్రపంచ స్థాయి ప్లాట్‌ఫామ్‌ల మధ్య అసమానతలు తొలగాయి. ఈ లెవీని మళ్లీ తొలగించడంతో భారత డిజిటల్ పబ్లిషర్స్‌కు ఇబ్బందులు మొదలయ్యాయి. భారీ మూలధనంతో ఉన్న అంతర్జాతీయ సంస్థలను ఎదుర్కొనేంత వనరులు దేశీయ సంస్థల వద్ద లేకపోవడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

## పసిడి ప్రియులకు షాక్..



**న్యూఢిల్లీ:** ట్రంప్ సుంకాల ప్రభావమో.. లేదంటే హెచ్ 1బీ వీసాల ప్రభావమో తెలియదు గానీ.. బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు.

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం

# ఆధిపత్యాన్ని నిరూపించుకున్న 'ట్రిన్‌బాగో నైట్ రైడర్స్'

### ఐదోసారి టైటిల్ కైవసం




**గయానా:** కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఫైనల్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ మరోసారి విజేతగా నిలిచింది. దీనితో ఈ టోర్నమెంట్లో తమ జట్టు ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో నికోలస్ పూరన్ సారథ్యంలోని నైట్ రైడర్స్ జట్టు గయానా అమెజాన్ వారియర్స్‌ను మూడు వికెట్ల తేడాతో ఓడించి ఐదోసారి కప్‌ను కైవసం చేసుకుంది.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు చేపట్టిన గయానా అమెజాన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 130 పరుగులకే పరిమితమైంది. ఇక గయానా అమెజాన్ వారియర్స్ ఇన్నింగ్స్‌లో ఇఫ్తికార్ అహ్మద్ (30), బెన్ మెక్‌డెర్మాట్ (28), డ్వైన్ ప్రిటోరియస్ (25) నిలకడగా రాణించారు. అయితే మిగితావారు పెద్దగా రాణించలేక పోవడంతో తక్కువ పరుగులకే పరిమితమయ్యారు. ఇక నైట్ రైడర్స్ బౌలర్లలో సౌరభ్ నేత్రావల్కర్ మూడు వికెట్లు పడగొట్టగా, అకేల్ హొసేన్ రెండు వికెట్లు తీశాడు. అలాగే ఉస్మాన్ తారిఖ్, ఆండ్రీ రస్సెల్ చెరో వికెట్ సాధించారు.



ఇక 131 పరుగుల సునాయాస లక్ష్యంతో బరిలోకి దిగిన ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జట్టుకు ఆరంభంలో ఓపెనర్లు అలెక్స్ హేల్స్ (26), కొలిన్ మున్రో (23) మంచి శుభారంభం అందించారు. అయితే, ఆ తర్వాత గయానా బౌలర్లు వేగంగా వికెట్లు తీసి మ్యాచ్‌పై పట్టు సాధించారు. టోర్నీలో అద్భుతంగా రాణించిన కెప్టెన్ నికోలస్ పూరన్ కేవలం ఒక పరుగుకే వెనుదిరగడం నైట్ రైడర్స్‌ను ఆందోళనకు గురిచేసింది. కానీ, ఆ తర్వాత సునీల్ నరైన్ (22), కీరన్ పొలార్డ్ (21) కీలకమైన పరుగులు చేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు. చివరకు అకేల్ హొసేన్ విన్నింగ్ షాట్ ఆడడంతో నైట్ రైడర్స్ మూడు వికెట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

ఇక గయానా బౌలర్లలో కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ మూడు వికెట్లు తీయగా.. షమర్ జోసెఫ్, డ్వైన్ ప్రిటోరియస్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కానీ వారి ప్రయత్నాలు జట్టును గెలిపించడానికి సరిపోలేదు. ఈ విజయంతో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ చరిత్రలో ఐదోసారి టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ..

**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. సూపర్-4లో పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాది మట్టికరిపించింది. దాయాది నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని మరో 7 బాల్స్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ టీమ్‌ఇండియాకు మంచి ఓపెనింగ్ ఇచ్చారు. అభిషేక్ శర్మ ఫోర్లు, సిక్సులతో పాక్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. ఈ క్రమంలో టీ20ల్లో తక్కువ బాల్స్‌లో 50 సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కేవలం 331 బంతుల్లోనే 50 సిక్సులు బాదిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఆ రికార్డు వెస్టిండీస్ ఆటగాడు ఈవిన్ లూయిస్ పేరుపై ఉన్నది. అతడు 366 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు. మూడో స్థానంలో ఆండ్రే రస్సెల్ ఉండగా, హజ్రతుల్లా జాజై (అఫ్గానిస్థాన్), టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 350 బంతుల్లో 50 సిక్సులు కొట్టిన వారి జాబితాలో నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు.

ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74 రన్స్ చేసిన అభిషేక్ మరో రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదాడు. దీంతో



అంతర్జాతీయ టీ20ల్లో రెండుసార్లు తొలి బంతికే సిక్స్‌లు బాదిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

# వన్డేల్లో తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ఆటగాడు క్వింటన్ డికాక్ వన్డేల్లో తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నాడు. అతడు 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ టోర్నీలో అతడు 594 పరుగులు చేశాడు. అలాగే క్వింటన్.. టీ20 వరల్డ్ కప్ 2024 సౌతాఫ్రికా స్క్వాడ్‌లోనూ భాగమయ్యాడు. టీ20 ఫార్మాట్‌కు అతడు రిటైర్మెంట్ అయితే ప్రకటించలేదు కానీ.. టీ20 వరల్డ్ కప్ తర్వాత నుంచి ఫ్రాంఛైజీ క్రికెట్ ఆడటం మీద దృష్టి పెట్టాడు. అతడు అంతర్జాతీయంగా.. చివరిసారి టీ20 వరల్డ్ కప్ 2024లో టీమ్‌ఇండియాతో సౌతాఫ్రికా తలపడిన ఫైనల్ మ్యాచ్‌లో కనిపించాడు.

క్వింటన్ డికాక్ పునరాగమనం గురించి దక్షిణాఫ్రికా కోచ్ షుక్రీ కాన్రాడ్ మాట్లాడాడు. అతడి రాక జట్టుకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందన్నాడు. 'క్వింటన్ జట్టులోకి తిరిగి రావడం మాకు సానుకూలాంశం. మేం గత నెలలో అతడితో మాట్లాడాం. అతడు ఇప్పటికీ దేశం తరఫున ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నాడు. అతడి శక్తి, సామర్థ్యాల గురించి అందరికీ తెలుసు. అతడు తిరిగి రావడం జట్టుకు ఎంతో ప్రయోజనకరం' అని దక్షిణాఫ్రికా కోచ్.. షుక్రీ కాన్రాడ్ అన్నాడు.

దక్షిణాఫ్రికా.. అక్టోబర్ 12 నుంచి పాకిస్థాన్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో



భాగంగా రెండు టెస్ట్‌లు, మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. వన్డే, టీ20 స్క్వాడ్‌లో క్వింటన్ డికాక్ చోటు దక్కించుకున్నాడు. అయితే గాయం వల్ల టెంబా బవుమా జట్టుకు దూరమయ్యాడు. ఐడెన్ మార్‌క్రమ్ వైట్ బాల్ స్క్వాడ్‌లో లేడు. కేవలం టెస్ట్ స్క్వాడ్‌లో ఉన్నాడు. టెస్ట్ జట్టుకు ఐడెన్ మార్‌క్రమ్, టీ20 జట్టుకు డేవిడ్ మిల్లర్, వన్డే జట్టుకు మాథ్యూ బ్రీట్జ్‌కే కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# నా పేరు వాడుకుని డబ్బు సంపాదిస్తున్నారు..

### పాక్ మాజీలపై ఇర్ఫాన్ పఠాన్ ఫైర్

**న్యూఢిల్లీ:** కొంతమంది పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు సోషల్ మీడియాలో తన పేరును ప్రతికూలంగా ఉపయోగించడాన్ని టీమ్‌ఇండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. టీవీ ఛానెళ్లలోకి వెళ్లి తన గురించి చెత్తగా మాట్లాడుతున్నారని, ఇలా చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారని ఫైరయ్యాడు. షాహిద్ అఫ్రిదితోపాటు మరికొంతమంది పాక్ మాజీలను ఉద్దేశించి ఇర్ఫాన్ పఠాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

'పొరుగు దేశం (పాకిస్థాన్) మాజీ క్రికెటర్లు నా పేరు ఉపయోగించి చాలా షోలు చేస్తున్నారు. సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో నా పేరును వాడుకుంటున్నారు. వారిలో కొందరు న్యూస్ ఛానల్స్ డిబెట్స్‌లోకి వెళ్లి నా గురించి చెత్తగా మాట్లాడుతున్నారు. మీరు ఇలా నా పేరు వాడుకుని డబ్బు సంపాదిస్తున్నారు. దాంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అందుకు నేను సంతోషంగానే ఉన్నాను. ఇక్కడ



ఎవరిని అవహేళన చేయడం లేదు. మేం భారతీయులం. టీమ్‌ఇండియా ఆడనప్పుడు ఇతర జట్ల ఫలితాల గురించి పట్టించుకోం. 2022 టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. అప్పుడు నేను గానీ, ఇతర ఏ భారత క్రికెటర్ కూడా సోషల్ మీడియాలో దీని గురించి పోస్టు పెట్టలేదు. భారత్ ఆడకపోతే వేరే జట్ల గురించి మాకు అనవసరం. పాకిస్థాన్ లేదా మరే ఇతర జట్టు గెలిచినా ఓడినా మేం పట్టించుకోం. పాక్.. భారత్‌తో ఆడినప్పుడు మాత్రమే మేము దాని గురించి మాట్లాడతాం. భారత జట్టు ఏవైనా తప్పులు చేస్తే వాటిని కూడా ఎత్తిచూపుతాం. కానీ, మీ జట్టు (పాక్) గురించి పట్టించుకోం. కానీ, అనవసరంగా రెచ్చగొడితే మాత్రం కచ్చితంగా తగిన విధంగా సమాధానం చెబుతాం' అని పాక్ మాజీలను ఇర్ఫాన్ పఠాన్ హెచ్చరించాడు.

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియానే విజయం సాధించింది. ఈ చిరకాల ప్రత్యర్థులు మరోసారి తలపడే అవకాశముంది. సూపర్-4లో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో పాక్ గెలిస్తేనే అది సాధ్యమవుతుంది.






## దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

**టాకీస్:** మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉ ండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉ ంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## కాంతారా చాప్టర్ 1 ట్రైలర్ విడుదల

**టాకీస్:** 2022లో రికార్డు సృష్టించిన 'కాంతర'.. మరోసారి దాన్ని రిపీట్ చేసేందుకు సిద్ధమైంది. దీనికి ప్రీక్వెల్‌గా 'కాంతార చాప్టర్ 1' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని




ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. రిషబ్ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. రుక్మిణి వసంత్ మహారాణి పాత్రలో కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. శాండల్‌వుడ్ మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు రిషబ్ శెట్టి. కాంతార సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టి ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో కాంతార చాప్టర్ 1లో నటిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది రిషబ్ శెట్టి టీం.

## మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

### 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్




**టాకీస్:** తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగా స్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.

## ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్ విడుదల




**టాకీస్:** తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు- వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు- సమాచారం.

## వెంకీ, త్రివిక్రమ్ కాంబోలో మూవీ

### అక్టోబర్‌లో రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్

**టాకీస్:** వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ -టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత ఎస్ రాధాకృష్ణ తెరకెక్కించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించనున్నాడని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత



రావాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు వెంకీ.

## ఇక సస్పెన్స్ షురూ..

## మోహన్‌లాల్ దృశ్యం 3 లాంచ్

**టాకీస్:** మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన చిత్రం దృశ్యం. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేసే ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. మోహన్ లాల్, మీనా కాంబోలో వచ్చిన ఈ ఫ్రాంఛైజీలో దృశ్యం 2 కూడా వచ్చింది. కాగా ఇప్పుడిక మరోసారి ట్విస్టులతో కూడిన థ్రిల్‌ను ప్రేక్షకులకు అందించేందుకు మూడో పార్టుకు సంబంధించిన అప్‌డేట్ అందించారు మేకర్స్. దృశ్యం 3 సోమవారం లాంచ్ అయింది. కేరళలోని పూతొట్ట లా కాలేజీలో మోహన్ లాల్, జీతూజోసెఫ్ అండ్ టీం సమక్షంలో పూజా కార్యాక్రమాలతో దృశ్యం ఘనంగా మొదలైంది. దీంతోపాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైనట్టు సమాచారం. మూడో పార్టులో కూడా మీనా మరోసారి తన పాత్రలో కనిపించనుంది. దృశ్యం 3లో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది టీం. మొత్తానికి చాలా కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టుకు సంబంధించి క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు మోహన్‌లాల్.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.